# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 21 జూన్ 2025



# ఆలయ నిర్మాణానికి పాడి ఉదయ్ నందన్‌రెడ్డి ఆర్థిక చేయూత

- 50 వేల రూపాయల విరాళం అందించిన ఎఫ్ టీవీ సీఈవో
- కృతజ్ఞతలు తెలిపిన గంగారం గ్రామస్తులు

**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం గంగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఎఫ్ టి వి సి ఈ ఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి 50 వేల రూపాయలను తన సిబ్బంది చేత అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వీణవంక మండల కేంద్రానికి చెందిన ఉదయ్ నందన్ రెడ్డి తాను పుట్టి పెరిగిన గ్రామం పై మమకారంతో ఇప్పటికే లక్షలాది రూపాయలను నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్ ల రూపంలో అందిస్తూ వారి ఉన్నత చదువులకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వం తనకు అందించే రైతు బంధు నిధులను సైతం మెడికల్ విద్య అభ్యసి స్తున్న విద్యార్థులకు అందించి తన మానవత్వాన్ని చాటుకుంటు న్నారు. మండల ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అందు బాటులో లేకున్నా తన సిబ్బంది ద్వారా వారి కష్టాలను తీరుస్తూ వారికి అండగా నిలబడుతున్నారు. మంచి చెడులకు హాజరవుతూ వారి కుటుంబాలకు





ధైర్యం చెప్పడమే కాకుండా తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ వారి కుటుంబంలో సభ్యుడిగా ఉదయ్ నందన్ రెడ్డి ఉంటున్నారు. మండలంలోని ఏ గ్రామంలో ఆలయ నిర్మాణాలు జరిగిన తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ ఆ గ్రామ ప్రజల కు తన వంతు సహాయ సహకారాలను అందిం చడం ఉదయ్ నందన్ రెడ్డి కే సాధ్యం. అందులో భాగంగా మండలంలోని గంగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి సహాయ సహకా రాలు అందించాలని ఆ గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ఉదయ్ నందన్ రెడ్డిని కోరగా 50 వేల రూపాయలను అందించి వారికి అండగా నిలిచారు. మేము అడగగానే స్పందించి మాకు ఆలయ నిర్మాణానికి సహకరించిన పాడి ఉదయనందన్ రెడ్డి కుటుంబం చల్లగా ఉండా లని ఆ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని గంగారం గ్రామ ప్రజలు వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో గంగారం మాజీ సర్పంచ్ ఆలయ కమిటీ చైర్మన్ పింగళి కోమల్ రెడ్డి వీణవంక మాజీ జడ్పీటీసి దాసరపు ప్రభాకర్ వైస్ చైర్మన్ కాసం సంపత్ రెడ్డి కార్యవర్గ సభ్యులు కొల్లూరు కుమార్ కూరపాటి కుమారస్వామి బైరెడ్డి సాయిరెడ్డి వెన్నంపల్లి నారాయణ అమృత ప్రభాకర్ మంతెన శ్రీధర్ తో పాటు గంగారం గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాజర్లకు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నేత పుల్లూరి సదానందం

**జమ్మికుంట, జూన్ 20(నినాదం న్యూస్) :** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ భౌతిక గాయానికి ఘన నివాళులు అర్పించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కాంగ్రెస్ నేత పుల్లూరి సదానందం. శుక్రవారం టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో గాజర్ల రవి అంత్యక్రియలకు హాజరైన సదానందం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి కిట్టుకూరు అడవి ప్రాంతంలో ఈనెల 18 వ తేదీన తెల్లవారుజామున జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్రప్రదేశ్ ఒడిస్సా ఏఓబి దండకరణ్యం ఇంచార్జ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృత దేహం వారి స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి శుక్రవారం రోజున ఉదయం వారి నివాసానికి తీసుకురాగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భర్త కాంగ్రెస్ నేత పుల్లూరి సదానందం హాజరై మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్రప్రదేశ్ ఒడిస్సా ఏఓబి దండకరణ్యం ఇంచార్జ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతదేహానికి పూలమాల



వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఊర్లలో భూస్వామ్య పెత్తందారుల దొరల ఆగడాలు భరించలేక పీడిత ప్రజల పడుతున్న ఇబ్బందులను భరించలేక 40 సంవత్సరాల క్రితం గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ అజ్ఞాతంలోకి వెళ్లి మావోయిస్టు పార్టీలో చేరారు దళ సభ్యుడు నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి కేంద్ర కమిటీ సభ్యుడి దాకా ఎదిగి ఎన్ కౌంటర్ లో మరణించారని వారి కుటుంబం మొత్తం పీడిత ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలోకి వెళ్లారని వారి పెద్దన్న గాజర్ల సారయ్య సుదీర్ఘకాలంగా మావోయిస్టు పార్టీలో పనిచేసి గతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందాడని వారి చిన్న తమ్ముడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు మావోయిస్టు పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసి అనారోగ్యం కారణాలతో గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి లొంగి పోయినారు ప్రస్తుతం గాజర్ల అశోక్ అలియాస్ ఐతు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగారనే పేరుతో అడవులలో ఉన్న కనిజ సంబదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ఎందుకే మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న ఆదివాసి గిరిజన దళిత బలహీన వర్గాల బిడ్డలను పీడత ప్రజల హక్కుల కోసం పనిచేస్తున్న మావోయిస్టులను బా టకపు ఎన్ కౌంటర్ ల పేరుతో చిత్రహింసలు పెట్టి పిట్టల లాగా కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మావో యిస్టు పార్టీ శాంతి చర్చలకు తమ సిద్ధమని ప్రకటించి నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పీడద ప్రజల కోసం పోరాటం చేసి ఎన్ కౌంటర్ లలో మరణించిన మావోయి స్టుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి ఆశయాలు వృధా కావని అన్నారు.


# పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సు సౌకర్యం

- ప్రయానికులు ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలి
- జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కే.ఆంజనేయులు

**కుత్బుల్లాపూర్, జూన్20 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలతో పుణ్యక్షేత్రాల దర్శనం కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జీడిమెట్ల ఆర్టీసీ బస్ డిపో నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం మెట్రో డీలక్స్ బస్సులను నడిపిస్తామని ప్రయాణికులు ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని జీడిమెట్ల ఆర్టిసి డిపో మేనేజర్ కే ఆంజనేయులు తెలిపారు. పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఏర్పాటు చేస్తున్న బస్సు సౌకర్యంలో భాగంగా శ్రీ జోగులాంబ అమ్మవారి దర్శనం, పురాతన బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ దర్శనం, సమీపంలోని శివాలయాలు దర్శించుకోవచ్చని తెలిపారు. అనంతరం మంత్రాలయం చేరుకొని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానంతరం పరిసరాలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని



ప్రత్యేక పూజలు నిర్వహించుటకు ఏర్పాటు చేశామన్నారు. జూన్ 27వ తారీకు శుక్రవారం రోజున ఉదయం ఐదు గంటలకు మొదటి బస్సు దుండిగల్ నుండి బయలుదేరి గండిమైసమ్మ, షాపూర్ నగర్, చింతల్, జగద్గిరిగుట్ట, బాలనగర్, జేబీఎస్ మీదుగా శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని డిపో మేనేజర్ పేర్కొన్నారు. శ్రీ జోగులాంబ అమ్మవారి దర్శనానికి వెళ్లే ప్రయాణికులకు ప్రత్యేక ప్యాకేజీలో పెద్దలకు 1200 పిల్లలకు 600 ల రూపాయలుగా టికెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
పుణ్యక్షేత్రాల దర్శనం కొరకు
టూర్ ప్యాకేజ్ పెద్దలకు 1200/- రూ., పిల్లలకు 600/- రూ.
9959226150, 9959615886,
944092583, 8106309252
కె. ఆంజనేయులు 9959989931
Paytm

బస్సు సౌకర్యం ప్రతి శని, ఆదివారాలు ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఉదయం 5 గంటలకు దుండిగల్ నుండి బయలుదేరుతుందని పుణ్యక్షేత్రాల దర్శనానంతరం అదేరోజు రాత్రి 11 గంటలకు ప్రయాణికులు అందరినీ సురక్షితంగా వారు బయలుదేరిన ప్రాంతంలో సురక్షితంగా దించుతామని ఆయన తెలిపారు. 35 నుండి 40 మంది ప్రయాణికులు అమ్మవారి దర్శనం కోసం వెళ్లడానికి సిద్ధమైన ట్లయితే ప్రత్యేకంగా బస్సును ఆ కాలనీకి, బస్తీకైనా పంపించి ప్రయాణికులను ఎక్కించు కుంటామన్నారు. పుణ్యక్షేత్రాల దర్శనం కోసం అతి తక్కువ ఖర్చుతో క్షేమంగా, సుఖవంత మైన ప్రయాణం కలిగించుటకు ఆర్టీసీ ఎండి సజ్జనార్ దైవ దర్శనానికి వెళ్లే ప్రయాణికులకు ప్రత్యేకంగా కల్పించిన మెట్రో డీలక్స్ బస్సు సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలని డిఎం ఆంజనేయులు ఈ సందర్భంగా ప్రయా ణికులను కోరారు. జోగులాంబ అమ్మవారి దర్శనం కోసం వెళ్లే ప్రయాణికులు అడ్వాన్స్ బుకింగ్ కొరకు, ఇతర వివరాలకు 9959 226150, 9959 615886, 81063 09252 నెంబర్లకు సంప్రదించాలని సూచిం చారు. ఆన్లైన్లో ఫోన్ పే, లేదా గూగుల్ పే ద్వారా టికెట్లను ముందస్తుగా బుకింగ్ సదుపాయం ఉన్నదన్నారు. ఆన్లైన్లో ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా జీడిమెట్ల ఆర్ టి సి డిపో మేనేజర్ కే ఆంజనేయులు సెల్ నెంబర్ 9959989931 నెంబర్ కు డబ్బులు పంపించవచ్చని వాటికి కావలసిన రిసిప్ట్ సదుపాయం ఆన్లైన్ ద్వారా ప్రయాణికులకు అందిస్తామని, ఒరిజినల్ టికెట్ మాత్రం దర్శనం కోసం బస్సు వద్దకు వచ్చినప్పుడు బస్సులోనే అందజేస్తామని డిపో మేనేజర్ ఆంజనేయులు వివరించారు.

# కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.చంద్రశేఖర్

**కాప్రా జూన్ 20 (నినాదం న్యూస్):** కార్మికుల ఉద్యోగ భద్రతను తొలగిస్తూ, పెట్టుబడిదారుల ప్రయోజనాలకే మక్కువ చూపుతున్న కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో కమలానగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్





లను వ్యతిరేకిస్తూ జూలై 9న జరగనున్న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మెకు సీఐటీయూ మద్దతు ప్రకటించింది. కనీస వేతనం నెలకు రూ.26,000గా నిర్ణయించాలి, ఔట్‌సోర్స్, ఫిక్స్ టర్మ్, ట్రైనీలు, అప్రెంటిస్‌లను క్యాజువలైజ్ చేయకూడదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై సెంట్రల్ ఎక్సైజ్ తగ్గించాలి. జీఎస్టీను ఆహారం, మందులు, వ్యవసాయ ఉత్పత్తులపై తొలగించాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రత చట్టానికి హామీ ఇవ్వాలి. ఉద్యోగ భద్రతపై ప్రభావం పడుతుందన్నారు. 10 గంటలకు పెంచే ప్రయత్నం జరుగుతున్నదని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న దేశ వ్యాపిత సమ్మె చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, స్థానిక కార్మిక సంఘాలు ఉద్యోగ ఫెడరేషన్ లు పిలుపునిచ్చాయని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రిక చేయాలి లాంటి మొత్తం 20 డిమాండ్లను నెరవేర్చి వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శంకర్ రావు, మేడ్చల్ జిల్లా సిఐటియు అధ్యక్షుడు ఎర్ర అశోక్, టీయూసీఐ ప్రవీణ్, ఐఎఫ్‌టీయూ లక్ష్మయ్య, టిఆర్ఎస్ కె వి ప్రభాకర్, సిఐటియు జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ, ఆశా వర్కర్స్ నేత రేవతి కళ్యాణి, మున్సిపల్ నాయకులు ఎన్.శ్రీనివాస్, సిఐటియు నాయకులు రాజశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హఠ యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- యోగా గురువు శంకరాచారి

**జవహర్ నగర్, జూన్ 20 (నినాదం న్యూస్):** హఠ యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని యోగా గురువు శంకరాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడ సాయిభవాని ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హఠ యోగా ఆశ్రమం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ యోగా కార్యక్రమంలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. యోగాలోని ఆసానా లు మానవుని జీవితకాలం పెంచు తుందని, ప్రాణవాయువుతో శ్వాసకోశ వ్యాధులు దూరం అవు తాయని చెప్పారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.






# ఆషాడ మాసం బోనాలకు అధిక నిధులు కేటాయించాలి

- దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కుండ సురేఖకు ఎమ్మెల్యే వినతి



**అల్వాల్, జూన్ 20 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రాంత ముఖ్య పండుగ అయిన ఆషాడ బోనాలు పండుగలకు అధిక నిధులు కేటాయించాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మ దాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖని తెలంగాణ రాష్ట్ర సచివాల యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నాలుగో అంతస్తులో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గనికి ఆషాడమాస బోనాల పండుగకు అధిక నిధులు కేటాయించాలని, నూతన దేవాలయాలకు కూడా నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలోని పెద్ద దేవాలయాలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనే దేవాలయాల్లో రంగము పోతురాజుల వీరంగం చేసి దేవాలయాలకు అధిక నిధులు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కృషి చేయాలని మంత్రివర్యులకు వినతిపత్రం అందజేశారు. అందుకుగాను మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ డివిజన్ అభివృద్ధే ధ్యేయం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, జూన్20 (నినాదం న్యూస్) :** అల్వాల్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ మౌలిక వసతుల సదుపాయాలకు కల్పనకు పెద్దపీట వేయడం జరుగుతుందని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్ లోని వెంకటాపురం కొత్త బస్తి ఎం ఈఎస్ కాలనీలలో అధికారుల తో కలిసి పర్యటించారు. కొత్త బస్తీలో అంతర్గత రోడ్డు, ఎం ఈ ఎస్ కాలనీలో వాటర్ స్టాగ్ నే షన్ వంటి సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే ఉన్న డి ఈ ప్రశాంతి ఏ ఈవరుణ్ దేవ్ లకు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సమస్యలను వివరించారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, విశాల్, సాజిద్, కాలనీవాసులు మరియు మహిళలు పాల్గొన్నారు.


## వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) :** వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పిల్లలకు 100 నోట్ బుక్స్ ను పంపిణీ చేసినట్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అఖిలాండం, సంధ్యారాణి, కోశాధికారి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు 100 నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం తోపాటు వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలి

- బీసీ లకు 42 శాతం రిజ్వేషన్లు ఇవ్వాలి
- బీసీ సంఘం నాయకుడు రవీందర్ గౌడ్



**హుస్నాబాద్ జూన్ 20 (నినాదం న్యూస్):** బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి. గురువారం రోజు హుస్నా బాద్ నియోజక వర్గంలోనీ కోహెడ మండల కేంద్రంలో బీసీల సమస్యల మీద బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్ల రేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక పంచాయతీ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కేంద్రము అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టసభలలో స్థానిక పంచాయతీ ఎన్నికలలో, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం 50% రిజర్వేషన్లు వచ్చే విధంగా మోడీ ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశాలలో చట్టం చేయాలని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. ఎస్సీ ఎస్టీ వలే బీసీలకు సబ్ ప్లాన్ చట్టం తేవాలని, కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం (ఆర్ కృష్ణయ్య ) పక్షాన కోరడం జరుగుతుంది. అదేవిధంగా జనగణలో కుల గణన చేసి బీసీల వాటా తేల్చాలని, దేశవ్యాప్త జన కుల గణన కొరకు పదివేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని, తూతూ మంత్రంగా బడ్జెట్ కేటాయిస్తే ఇంకా 10 ఏళ్ల అయినా లెక్కలు తేలవని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది. బీసీలను మోసం చేయాలని చూస్తే రాష్ట్రం, దేశం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కోహెడ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మంద సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మల్హార్‌లో పెద్దపులి సంచారం కలకలం

**మల్హార్ జూన్ 20 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. శుక్రవారం ఆవు పై పెద్దపులి దాడి చేసి చంపింది. గత మూడు రోజులుగా తాడిచర్ల, కొయ్యూర్, మల్లారం, పెద్దతూండ్ల అటవీప్రాంతంలో పులి సంచారం తో పులి పాదముద్రలు అటవీశాఖ అధికారులు గుర్తించారు. అటవీ గ్రామాల్లోని ప్రజలు, రైతులు ఒంటరిగా వెళ్లవద్దని అటవీ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.



# రైతు నేస్తం మద్దుల ప్రశాంత్

## సొంత ఖర్చుతో దారి ఏర్పాటు - వాన కాలంలో అన్నదాతకు ఇబ్బంది కాకుండా చొరవ

**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్):** ప్రస్తుత మార్కెట్ మాయాజాలంలో అందరికంటే ఎక్కువ రైతు ఇబ్బందుల పాలవుతున్నాడని అందరికీ తెలుసు. అన్నదాతకు అండగా ఉండాలని అందరూ అంటుంటారు కానీ, ఆచరణలో తాము చేయగలిగిన పని చేయదానికి మాత్రం వెనుకాడుతుంటారు. అయితే, ఓ యువ నేత మాత్రం కర్షకుడికి అండగా నిలిచేందుకు మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించే ప్రయత్నం చేశారు. ఇంతకీ సదరు యువ లీడర్ ఎవరంటే.. వీణవంక మండలం లస్మక్క పల్లి గ్రామ నేత మద్దుల ప్రశాంత్ పటేల్. వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామం నుండి మామిడి తోటకు వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళుతూ ఉంటారు. ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురద మయంగా మారి ఇబ్బంది కరమైన పరిస్థితులు ఏర్పడతాయని.. ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలని సంకల్పంతో.. ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్ వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్, రాజిరెడ్డి, కుమార్ కొండల్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు. కాగా, "ఉన్న ఊరుకి సేవ చేస్తే.. కన్నతల్లికి సేవ చేసినట్టుగా భావించాలని, యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ తన శక్తి మేరకు.. గ్రామ సర్వతోముఖాభివృద్ధికి తనవంతు ప్రయత్నము ఎల్లవేళలా చేస్తుండడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి, నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి సహాయ సహకారాలు.. అండదండలతో.. ప్రజాసేవలో తాను మరింత ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ప్రశాంత్ పటేల్ వెల్లడించారు.



# కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన కల్గి ఉండాలె

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్



**మహాముత్తారం, జూన్ 20(నినాదం న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ సూచించారు. శుక్రవారం మహాముత్తారం గ్రామంలోని రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సురక్షబీమా యోజన, జీవన జ్యోతి బీమా, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలను వివరించారు. బ్యాంకు లావాదేవీలు నిర్వహించే ప్రతి ఒక్కరు సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రస్తుతం సైబర్‌నేరాలు పెరిగి పోయాయని, ఆర్థిక మోసాలకు గురికావద్దని ఆయన అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు అకౌంట్, ఓటీపీ గురించి అడిగితే వివరాలు చెప్పవద్దన్నారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే 1930 నెంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం బ్యాంకులు అందిస్తున్న సేవలు, పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఓ రోహన్, కౌన్సిలర్ మారగోని రాజేష్, సీఎస్పీ రమాకాంత్, రైతులు పాల్గొన్నారు.

# నేడు పటాన్ చెరులోఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు

- మైత్రి మైదానంలో పూర్తయిన ఏర్పాట్లు - 3000 వేల మంది హాజరవుతారని అంచనా
- ప్రతి ఒక్కరికి యోగ గొప్పతనం తెలియజేయడమే లక్ష్యంగా యోగా డే వేడుకలు
- భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు - పటాన్ చెరు పటాన్ గూడెం మహిపాల్ రెడ్డి





**జిన్నారం/ పటాన్ చెరు జూన్ 20 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి యోగా ప్రాముఖ్యత తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నేడు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మైత్రి మైదానంలో యోగా డే వేడుకల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో.. విశ్వశాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ ఉద్దేశమని తెలిపారు. విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలు యోగ విశిష్టతను తెలుసుకొని ప్రతిరోజు యోగ సాధన చేస్తున్నారని తెలిపారు. యోగ మార్గం ఆవిష్కృతమైన భారతదేశంలో ప్రజలందరూ యోగ సాధన చేసి పరిపూర్ణమైన ఆరోగ్యం పొందాలని కోరారు. యోగ వేడుకలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహర్షి పతాంజలి సంస్థ శిక్షకుల ఆధ్వర్యంలో యోగ విన్యాసాలు చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం ఉదయం ఏడు గంటల నుండి. 9 గంటల వరకు యోగ వేడుకలు జరుగుతాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, కార్మికులు మహిళలు, విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా శివ పంచయాతన సహిత హనుమాన్ వార్షికోత్సవ వేడుకలు



**మల్హర్ జూన్ 20 (నినాదం న్యూస్):** శివ పంచయాతన సహిత హనుమాన్ ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవోపేతంగా జరిగాయి. శుక్రవారం ఉదయం నుండి హనుమాన్ ఆలయ పరిసరాల్లో కుంకుమార్చన, యజ్ఞ కార్యక్రమాలు అభిషేకాలు నవగ్రహ పూజ వేద పండితులు శ్యాంసుందర్ శర్మ,సమక్షంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య విశేష పూజలు జరిగాయి. హనుమాన్ ఆలయ పరిసరాల్లో గ్రామంలోని మహిళామణులు ఎంతో భక్తపార్వశ్యంతో చేసిన భజనలు పాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఆలయ వార్షికోత్సవ వేడుకలకు హాజరై ఐన గోనె శ్రీనివాస రావు కోట సమ్మయ్య, పుల్లరి నాగేశ్వరరావు, లింగన్నపేట శ్రీనివాస, లింగన్నపేట శేఖర్, లింగన్నపేట రమేష్, లింగన్నపేట చైతన్య, జంబోజు నరసింహా గంగాధరి సమ్మయ్య, ఆకుల రాజేశం సుగు ణాకర్ బుక్కరామచంద్ర, కోట చంద్రమౌళి, వేల్పుల రవి,రెవెల్లి లింగయ్య, రాజు నాయక్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భజన భక్తులకు శాలువాతో సన్మానం చేశారు ఇందులో భజన భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## బిజెపి కోదాడ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ

**కోదాడ (అనంతగిరి), జూన్ 20(నినాదం న్యూస్):**బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ కోదాడ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలో, బీజేపీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నిరంతరం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలైన స్వచ్ఛ భారత్, పీఎం కిసాన్, ఉజ్వలా యోజన, జనధన్, ముద్రా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల ప్రభావం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు ప్రతి నెలా 5 కిలోల నాణ్యమైన సన్న బియ్యం అందుతున్నదని గుర్తుచేశారు. ఈ పథకం ప్రధాని మోదీ సామాన్యులపై ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తుందన్నారు.పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కార్యాచరణ వేగవంతం చేయాలని, యువతను పార్టీలో చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి,జిల్లా కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ ,నూనె సులోచన, సాతులూరు హనుమంతరావు, పట్టణ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్, ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి రామారావు, సిద్దయ్య, వరయ్య, జల్ల నరసింహారావు, అరుణ,బూత్ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# కోటమ్మ మృతి బాధాకరం...

## కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



**కోదాడ (రూరల్),జూన్ 20 (నినాదం న్యూస్):** కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి కుక్కడపు ఖాజా మాతృమూర్తి కుక్కడపు కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం గ్రామంలో జరిగిన చిన్న కర్మ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ హాజరై కోటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కోటమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించినట్లుగా తెలిపారు. కాజా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్, కూచిపూడి మాజీ సర్పంచ్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ మండల కో అప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు,మండల యూత్ ఉపాధ్యక్షులు అంబడిపూడి రవి కుమార్,యరగాని శ్రీను,కుక్కడపు ఖాజా,కాకుమాను కోటిరెడ్డి, షేక్ రఫీ,కిరణ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన భూభారతి గ్రామసభలు

**మల్యాల, జూన్ 20( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భూ సమస్యలపై భూభారతి కార్యక్రమం పై ఈనెల మూడు నుండి 20 వరకు మండలంలోని 15 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి మండలంలోని అన్ని గ్రామాలలో మొత్తం 968 దరఖాస్తులు వచ్చినట్లు మల్యాల తాసిల్దార్ కే వసంత తెలిపారు. వచ్చిన దరఖాస్తుల నుండి ఇప్పటివరకు 636 ఆన్లైన్ చేయగా, 263 మంది దరఖాస్తుదారులకు సరైన పత్రాలు సమర్పించకపోవడంతో నోటీసులు ఇవ్వడం జరిగిందని తాసిల్దార్ వివరించారు .ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తిరుపతి, రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలస్తీన, ఇరాన్లపై యుద్ధం సామ్రాజ్యవాద కుట్రలో భాగమే

**నర్సంపేట, జూన్ 20(నినాదం):** పాలస్టీన, ఇరానులపై యుద్ధ దాడులు సామ్రాజ్యవాద కుట్రలో భాగమేనని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం నర్సంపేట పార్టీ కార్యాలయంలో శుక్రవారం కుసుంబ బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలికే బిజెపి మోడీ పద్ధతులను మార్చుకోవాలని లేకపోతే ప్రజా వ్యతిరేకతను చెవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదం - పెట్టుబడి దారీ విధానం సంక్షోభం లో చిక్కుకున్నదన్నారు. ఆ విధానం అనుసరిస్తున్న అమెరికా అనేక ఆర్థిక సమస్యలతో అంతరంగిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న దన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాల పై ఆర్థిక సుంకాలు, ట్యాక్సీలు విధిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతరంగిక సమస్యలను ఎగదోసి, సరిహద్దు దేశాలతో సమస్యలను ఎగదోస్తున్నాడని ఆరోపించారు. సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు యుద్ధ వాతావరణం కల్పించి యుద్దాలు చేస్తున్న తీరు భారత దేశం - పాకిస్తాన్ సమస్య, ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ఇజ్రాయిల్ - పాలస్తీనా గాజా యుద్ధ సమస్య, నేడు ఇజ్రాయెల్ ఇరాన్ పై సాగిస్తున్న యుద్ధ దాడులు అవే నన్నారు. యావత్ సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు పేద, వర్తమాన అభివృద్ధి చెందుతున్న దేశాలలో దోపిడీని పెంచి పోషిస్తున్న తీరు అంతర్గత సమస్యలను పోషించి నేడు పతనం చెందుతున్న తీరుతో యుద్ధాలను ఎగదోయటం జరుగుతుందన్నారు. ఆ క్రమంలోనే నేడు ప్రపంచంలో వివిధ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు దెబ్బ తింటున్న సామ్రాజ్యవాదం - పెట్టుబడి దారీ వ్యవస్థ ను తేటతెల్లం చేస్తుందన్నారు. దీనికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్తె తప్ప ఈ పెట్టుబడి దారీ, సామ్రాజ్య వాద వ్యవస్థ కాదని అందుకు అనుగుణంగా ప్రపంచ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ప్రజలు ప్రజా ఉద్యమాల ద్వారా ఈ దోపిడీ పెట్టుబడి దారీ వ్యవస్థ ను కూల్చాలని రవి పిలుపు నిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలలో బాగంగా జూన్ 20 నుంచి జిల్లా వ్యాప్తంగా పౌరహక్కుల పరిరక్షణ - ఓంకార్ గారి పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలు నిర్వహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై అనుసరిస్తున్న సాచివేత విధానాలకు వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్తాయి లో ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న, వంగల రాగసుధ, కనకం సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# సి.పి.ఐ .రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**అల్వాల్, జూన్ 20 (నినాదం న్యూస్)**
ఉద్యమాల రథసారథి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం నాడు వినాయక నగర్ లోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి సిపిఐ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల నాగరాజు మాట్లాడుతూ ఆగస్టు 19 .20 .21 .22 తేదీలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల కేంద్రంలో సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ మహాసభలు జరుగుతున్నట్లు ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారని పార్టీ నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు మహాసభలు నిర్వహిస్తారని గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో దాదాపు 50 బస్తీలను ఏర్పాటు చేసి లక్షలాదిమందికి ఇండ్లు ఇప్పించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది ఇంతటి ఘన చరిత్ర కలిగిన మేడ్చల్ జిల్లాలో సిపిఐ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న తరుణంలో జిల్లాలో రాష్ట్ర నాలుగోవ మహాసభలు జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి యాదగిరి జె రాములు ఎస్.కె అజీజ్ జె వెంకటరమణ సయ్యద్ యూసుఫ్ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

